WANTED

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**
**9492580091**

Facebook.varadhinews

విశ్వ
# వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

సంపుటి:1
సంచిక:81
శనివారం,
30.11.2024

# గోడ మీద పిల్లి జూపల్లి

## తెలంగాణ వ్యతిరేక శక్తులను తరిమికొడదాం

- రాష్ట్ర సాధకుడు కేసీఆర్
- పదేళ్లలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారు
- కేసీఆర్ జోలికొస్తే ఖబడ్దార్
- ప్రతి గ్రామంలో కేసీఆర్‌లు పుట్టకొస్తారు
- గాలి మాటలతో కాంగ్రెస్ సర్కారు గారడీ
- ఆరు గ్యారంటీల పేరుతో మోసం
- పథకాలు రద్దు చేసినందుకా సంబురాలు..?
- దీక్షా దివస్‌తోనే దశ దిశ
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



> “
> **గోడమీద పిల్లిలా జూపల్లి**
>
> మంత్రి జూపల్లి కృష్ణారావు గోడమీది పిల్లిలా వ్యవహరిస్తున్నారని నిరంజన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌లో పార్టీ తెలంగాణ ఇవ్వదని రాజీనామా చేసి.. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవులు పొందిన జూపల్లి కృష్ణారావు నేడు ఆ కృతజ్ఞతను మరిచి కేసీఆర్ అవినీతి అంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఓడిపోయినా ప్రభుత్వం నుంచి అన్ని సౌకర్యాలను అనుభవించిన ఆయన అవినీతి గురించి మాట్లాడడంలో అర్థం లేదన్నారు. కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు అందుబాటులో ఉండాలని, వారి యోగక్షేమాల్లో పాలుపంచుకుంటూ విశ్వాసాన్ని చూరగొనాలన్నారు. ప్రజలను మరిచిపోతే మనుగడ ఉండదని, గ్రామాల్లో కలిసి వచ్చే వారిని సమన్వయం చేసుకుంటూ గౌరవంతో మెలగాలన్నారు. ద్రోహం చేస్తూ మన పక్కల ఉండే వారిని గుర్తించి మసలుకోవాలని హితవు పలికారు.

వారధి న్యూస్, వనపర్తి:

రాష్ట్ర సాధన ఉద్యమంలో నాడు కేసీఆర్ చేపట్టిన దీక్షాదివస్‌తోనే తెలంగాణ ఏర్పాటుకు దశ దిశ నిర్ణయమైందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఈ స్ఫూర్తితోనే రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. పదేండ్లలో రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపామన్నారు. తెలంగాణ వ్యతిరేక శక్తులను అరికట్టేందుకు మరోసారి దీక్షా దివస్ చేయాల్సిన పరిస్థితి మరోసారి ఏర్పడిందని నిరంజన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం దీక్షాదివస్‌ను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించా రు. మొదటగా తెలంగాణ తల్లికి పులమాలలు వేసి అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం కోసం 200 ఏండ్లు ఉద్యమం జరిగిందని, ఇందులో 27 ఏండ్లు మహాత్మా గాంధీ పోరాటం చేశారని గుర్తు చేశారు. అదే కోణంలో 60 ఏండ్ల తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ 14 ఏండ్ల పోరాటంతో రాష్ట్ర ఏర్పాటు కల సాకారమైందని చెప్పారు. దశాబ్దాల తరబడి ఉద్యమం చేసి సాధించుకున్న రాష్ట్రంలో తెలంగాణ వ్యతిరేకులకు స్థానం లేకుండా చేయాలన్నారు. దేశంలో నాడు పంటల సాగులో అగ్రగామిగా ఉన్న పంజాబ్, హర్యానా లాంటి రాష్ట్రాలకు మించి తెలంగాణలో కేసీఆర్ ముందు చూపుతో మొదటిస్థానంలో నిలిపారన్నారు. ఏనాడూ ప్రజలకు కేసీఆర్ ఒట్టిమాటలు చెప్పలేదని, అమలు కాని హామీలు ఇవ్వలేదని ప్రజలందరి మేలు కోసం పరితపించి పనిచేశారన్నారు. 10 ఏండ్లలో కేసీఆర్ సంక్షేమ పథకాల్లో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపారని

..మిగతా 2 లో



# రేషన్ కార్డుదారులకు అలర్ట్..

- ఈ–కేవైసీకి డిసెంబర్ 31 చివరి గడువు
- లేదంటే కార్డుల తొలగింపు
- జనవరి నుంచి సరుకులు బంద్
- మెదక్ జిల్లాలో నత్త నడకన సాగుతున్న నమోదు
- సాంకేతిక సమస్యలతో జాప్యం
- ప్రతి ఒక్కరూ వివరాలు ఇవాలన్న పౌరసరఫరాల శాఖ

..మిగతా 2 లో

# షిండే అలక..


- ముంబైను వదిలి సొంత గ్రామానికి
- సీఎం పదవిపై వీడని సస్పెన్స్
- మంత్రి పదవులపై బేదాభిప్రాయాలు



వారధి, నేషనల్ బ్యూరో:

ఫలితాలు విడుదలై ఏడు రోజులు గడుస్తున్నా మహారాష్ట్ర సీఎం పదవిపై ఇంకా సస్పెన్స్ వీడలేదు. వారం రోజులు గడుస్తున్నా సీఎం ఎవరన్నది ఇంకా తేలలేదు. నిన్న సాయంత్రం అమిత్ షా బీజేపీ నేత ఫడ్నవీస్, శివసేన నేత షిండే,

..మిగతా 2 లో




# ఇందిరమ్మ ఇళ్లు

- నిరుపేదలకే మొదటి చాన్స్
- సొంత స్థలాలున్న వారికి ప్రాధాన్యం
- అదనపు గది నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్
- పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయాలి
- గృహ నిర్మాణ శాఖను బలోపేతం చేయండి
- అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

వారధి, స్టేట్ బ్యూరో:

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్లపై శుక్రవారం సాయంత్రం

..మిగతా 2 లో

# వరి ధాన్యంలో తెలంగాణ టాప్

- ఎన్నడూ లేని వి ధంగా జీవితకాల రికార్డు
- పండుగ చేసుకుంటున్న రైతాంగం
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- రైతులకు నచ్చిన పథకాలే కొనసాగిస్తాం
- మంత్రి తుమ్మల



..మిగతా 2 లో



## ఫుడ్ పాయిజన్ వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే కుట్ర
- కవిత జైల్లో ఉన్నప్పడే కేటీఆర్ హ్యాపీ
- త్వరలోనే చేసిన తప్పలకు జైలుకు పంపిస్తాం
- మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

3లో

## ప్రభుత్వ ఉద్యోగులకు ఐఆర్

- మూల వేతనంపై 5 శాతం మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

2 లో

## టెన్త్ పరీక్షల్లో మళ్లీ మార్పులు

- ఇంటర్నల్ మార్కుల ఎత్తివేత నిర్ణయం వాయిదా
- ఈ ఏడాది పాత విధానమే..

2 లో

# అక్రమ కేసులకు భయపడం

- జైలు జీవితం చిన్న గ్యాప్ మాత్రమే
- ప్రజా సమస్యలపై కొట్లాడుతాం
- ఏడాదిలో అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం
- కేసీఆర్ మాదిరి శాంతియుతంగా పోరాడాలి
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



వారధి, స్టేట్ బ్యూరో:

రాజకీయాల్లో తన జైలు జీవితం చిన్న గ్యాప్ మాత్రమేనని... అక్రమ కేసులు పెట్టినంత మాత్రాన వెనక్కి తగ్గేది లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఓ టీవీ చానల్ తో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ప్రతి అంశంపై నేతలు స్పందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రజల అవసరాలను బట్టి వివిధ అంశాలపై స్పందిస్తామన్నారు. తనపై అక్రమంగా కుట్రపూరితంగా పెట్టిన కేసు అని, అది తన రాజకీయ జీవితంలో చీకటి రోజు అన్నారు. అది "జస్ట్ పాజ్ మాత్రమే" అన్నారు. ఇలాంటి కుట్రలను అధిగమిస్తామన్నారు. రాజకీయ కుటుంబం నుంచి,

..మిగతా 2 లో




# ఫిబ్రవరిలో 'స్థానిక' సమరం!

- జనవరి 14న నోటిఫికేషన్
- మూడు దశల్లో ఎన్నికల నిర్వహణ
- షెడ్యూల్ ఖరారు చేసిన అధికారులు
- ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారికీ పోటీకి ఛాన్స్




2 లో



# లగచర్ల భూసేకరణ రద్దు

- రైతుల ఆందోళనతో వెనక్కు తగ్గిన ప్రభుత్వం
- భూసేకరణ రద్దు చేస్తూ ఉత్తర్వులు
- త్వరలో ఇండస్ట్రియల్ పార్క్ టెక్స్‌టైల్ కంపెనీలకు ప్రాధాన్యం

2 లో

డిసెంబర్ నుంచి

# ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి

తన నివాసంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఐఆర్

వారధి, స్టేట్ బ్యూరో:

ప్రభుత్వ రంగ సొసైటీలు, సంస్థలు, యూనివర్సిటీల ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ దారులతో సమానంగా మధ్యంతర భృతి (IR) ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఉద్యోగులకు మూల వేతనంపై 5 శాతం ఐఆర్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో అన్ని వర్గాల ఉద్యోగులకు ఆర్థిక ప్రోత్సాహం లభించనుండగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది ఉద్యోగుల కుటుంబాలకు ఇది మేలు చేస్తుందని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. నవంబర్ 14న ప్రారంభమైన ఈ ఉత్సవాలు ప్రజల్లో సర్కార్ పట్ల విశ్వాసాన్ని మరింత పెంచేలా పథకాలను, ప్రజా కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు సాగుతున్నాయి. విజయోత్సవాల నేపథ్యంలో ఉద్యోగులకు ఐఆర్ పెంపు చేసే నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం ప్రజల మధ్య సానుకూల భావనను పెంచేలా పనిచేస్తోంది. ఈ ఐఆర్ పెంపు, సర్కార్ పట్ల ఉద్యోగుల నమ్మకాన్ని మరింత బలపరుస్తుంది.

# ఫిబ్రవరిలో 'స్థానిక ' సమరం!

వారధి న్యూస్, మెదక్ జిల్లా బ్యూరో:

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల నిర్వహణకు ప్రాథమిక కార్యాచరణ కూడా కొంత ప్రారంభమైనట్టు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.కొత్త సంవత్సరంలోసంక్రాంతి పండుగ సమయంలో జనవరి 14న ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేస్తే. ఆ తర్వాత 21 రోజుల్లో (ఫిబ్రవరి మొదటి వారంలో ) ఎన్నికలు నిర్వహించేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికలను బ్యాలెట్ పత్రాలతో మూడు విడతల్లో నిర్వహించే విషయంలో మాత్రం ఇప్పటికే ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధన అమల్లో ఉండగా... ఈసారి ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు సమాచారం. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మండలానికి కనీసం ఐదు గ్రామపంచాయతీలు (ఎంపీటీసీ స్థానాలు) ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. డిసెంబర్ రెండో వారంలో నిర్వహించనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ రెండు అంశాలపై బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకునేందుకు పంచాయతీరాజ్ శాఖ కసరత్తు ప్రారంభించినట్టు సమాచారం.

**బీసీ రిజర్వేషన్లపై మల్లగుల్లాలు**


స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ప్రస్తుతం గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు 22 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దానిని 42 శాతానికి పెంచడం వల్ల అన్ని రకాల రిజర్వేషన్లు 50 శాతానికి మించుతాయి. దీనివల్ల రిజర్వేషన్లు 50 శాతానికి మించితే సుప్రీంకోర్టు తీర్పునకు అడ్డంకిగా మారుతుంది అన్న అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. జనాభా మేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి కులగలను చేపట్టిన సంగతి విదితమే. తాజా లెక్కలకు అనుగుణంగా బీసీల రిజర్వేషన్ల శాతాన్ని ఖరారు చేస్తూ బీసీ కమిషన్ తుది నిర్ణయం తీసుకోవాలి. ఆ రిజర్వేషన్ల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషన్కు పంపిస్తే.. ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేస్తుంది. ఈ నోటిఫికేషన్ జారీ అయ్యాక 21 రోజుల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. గత జనవరి 31 తో సర్పంచుల పదవీకాలం ముగిసింది .జూలై మొదటి వారంలో ఎంపీటీసీలు. జడ్పీటీసీలు. ఎంపీపీ. జడ్పీ చైర్ పర్సన్ల పదవీకాలం కూడా ముగిసింది. గ్రామపంచాయతీ పాలకమండళ్ల పదవీకాలం ముందుగా ముగిసినందున. ఎన్నికలు కూడా ముందుగా వాటికే నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల తర్వాత ఎంపీటీసీ. జడ్పిటిసి ఎన్నికలు నిర్వహిస్తారని సమాచారం. జిల్లాలో మొత్తం గ్రామపంచాయతీలు 469 ఉండగా జడ్పీటీసీ. ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.

# టెన్త్ పరీక్షల్లో మళ్లీ మార్పులు

వారధి, స్టేట్ బ్యూరో:

పదో తరగతి పరీక్ష విధానంలో మార్పులు చేపడుతూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం అనూహ్యంగా బ్యాక్ స్టెప్ వేసింది. వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించనున్న టెన్త్ పరీక్షల విధానంలో ఎలాంటి మార్పులు లేవని సర్కార్ స్పష్టం చేసింది. గతంలో ఉన్న విధానాన్నే ఈ విద్యాసంవత్సరం కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. 80 మార్కుల పరీక్ష, ఇంటర్నల్‌కు 20 మార్కుల విధానాన్నే ఈసారి కొనసాగించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రవెంకటేశం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 80 మార్కుల పరీక్ష, ఇంటర్నల్ 20 మార్కుల విధానానికి స్వస్తి చెప్పి వంద మార్కులకు పరీక్ష నిర్వహిస్తామని ఉత్తర్వులు జారీ చేయడంపై సర్కార్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. హడావుడి నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం చూపుతాయని వచ్చిన విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఇటీవల ఇచ్చిన జీవోను సవరించింది. అయితే 202526 విద్యాసంవత్సరం నుంచి మార్పులు ఉంటాయని, వంద మార్కుల విధానాన్ని కొనసాగించనున్నట్లు స్పష్టం చేసింది.

# గోడ మీద పిల్లి జూపల్లి



మొదటిపేజీ తరువాయి

గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నదని, ఇంతలా దిగజారిన పార్టీని దేశం లో ఎక్కడా చూడలేదన్నారు. ఎటు చూసినా.. ఏ వర్గం వారిని కదిలించినా ప్రజాగ్రహం పెల్లుబికుతున్నదన్నారు. నిత్యం అప్పులు చేశారని చెబుతున్న కాంగ్రెస్ మంత్రులు, నాయకులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికే రూ. 88వేల కోట్ల అప్పు ఉన్న సంగతిని గుర్తు చేసుకోవాలన్నారు. నిత్యం అబద్ధాలతో పాలన సాగిస్తున్నారని, గాలి మాటలతో గారడీ చేస్తూ తప్పుదోవపట్టిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇక ఎన్ని చెప్పినా నమ్మే స్థితిలో లేరన్నారు. గుత్తేదారులైన మంత్రులు బిల్లులు చేసుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటివరకు ఆరు శాఖలకు మంత్రులు లేరని, పాలన అధ్వానంగా తయారైందన్నారు. గాడితప్పుతున్న కాంగ్రెస్ పాలన నుంచి ప్రజల మనస్సును తప్పించేందుకు ప్రతి రోజూ కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తామంటూ అడ్డగోలు ప్రకటనలు చేస్తున్నదని విమర్శించారు. బట్టకాల్చి మీదవేసి బద్నాం చేస్తూ ఏదో సాకుతో అరెస్టుల పర్వాన్ని ముందుకు తెస్తున్నదన్నారు. అయితే, కేసీఆర్ లాంటి వ్యక్తిని ముట్టుకుంటే ఒక్కొక్క గ్రామంలో వందలాది కేసీఆర్‌లు పుట్టుకొస్తారని హెచ్చరించారు. రాష్ట్ర సాధనకు ముందు ఇలాంటి అనేక బెదిరింపులు చూశారని, ఈ బుడ్డ బెదిరింపులకు బీఆర్ఎస్‌లోని ఓ చిన్న కార్యకర్త కూడా భయపడరన్నారు.

**రైతులను ముంచినందుకా సంబురాలు..?**

పథకాలను రద్దు చేసినందుకేనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంబురాలు నిర్వహిస్తున్నదని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రైతుబంధును పూర్తిగా ఎత్తివేసిందని.., రూ.15వేలు రైతుభరోసా ఇస్తామంటూ మోసం చేసిందన్నారు. ఇదొక్కటే కాదు.. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా, గతంలో అమలైన వాటిని సైతం నిలిపివేయడం తో జనం ఆక్రోశాలను వెల్లగక్కుతున్నారన్నారు. రైతుబంధు లేక బాధల్లో ఉంటే సంబురాలు నిర్వహించుకోవడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు కేబినెట్ హోదాలో ఉన్నా.. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును పెండింగ్‌లో పెట్టారన్నారు. కేవలం పదిశాతం మేర మిగిలిన పనులను పూర్తి చేస్తే ఉమ్మడి జిల్లాలోని 12 లక్షల ఎకరాలకు సాగు నీరందుతుందన్నారు.

# రేషన్ కార్డుదారులకు అలర్ట్..

వారధి న్యూస్, మెదక్ జిల్లా బ్యూరో:

రేషన్ కార్డు ఉన్నవారికి మనస్శాంతి లేకుండా చేస్తున్నాయి కేంద్రం, రాష్ట్రాల్లో ప్రభుత్వాలు. ఎప్పుడూ ఏదో ఒక కండీషన్ పెట్టి.. పేదలకు టెన్షన్ పెంచుతున్నాయి. ఏదో ఒక విధంగా రేషన్ ఆపేయడానికి కొర్రీలు పెడుతున్నాయనే విమర్శలు ఎదుర్కొంటున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్నవారు తప్పనిసరిగా ఈకేవైసీ (EKYC) చేయించుకోవాలి అని కండీషన్ పెట్టింది. అది చేయించుకోని వారి రేషన్ కార్డులను కూడా రద్దు చేస్తామని హెచ్చరించింది. డిసెంబర్ 31లోగా ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలి. లేదంటే 2025 జనవరి 1 నుంచి రేషన్ సరుకులు రావు. ఆ రేషన్ కార్డు చెల్లదు అని అధికారులు చెప్పేస్తారు. మరి ఈకేవైసీ ఎలా చేయించుకోవాలి అనే డౌట్ ఉండొచ్చు. సింపుల్.. రేషన్ డీలర్ దగ్గరకు వెళ్లి.. ఈకేవైసీ చేయించుకుంటామని చెబితే.. వారు చేస్తారు. ఇందుకు చిన్న ప్రక్రియ ఉంది.పేదలు నిజంగానే పేదలా కాదా? వారు రేషన్ పొందేందుకు అర్హులా కాదా అనేది తేల్చేందుకు తెచ్చిన కండీషనే ఈకేవైసీ. చాలా మంది పేదలు కాకపోయినా, పేదలుగా చెప్పుకుంటూ.. రేషన్ సరుకుల్ని అక్రమంగా పొందుతున్నారని కేంద్రం దృష్టికి వచ్చింది. అలాంటి వాటికి బ్రేక్ వేసేందుకే కేంద్రం ఈ రూల్ తెచ్చింది. ఈకేవైసీ పూర్తి అయ్యాక.. ఆ రేషన్ కార్డును అప్‌డేట్ అయిన రేషన్ కార్డుగా భావిస్తారు. అందులో తాజా వివరాలు ఉంటాయి కాబట్టి, ఇక ఎలాంటి సమస్యా ఉండదు. ఇది రేషన్ సరుకులకు మాత్రమే కాదు.. రేషన్ కార్డు ద్వారా పొందే ఇతర పథకాల ప్రయోజనాలను కంటిన్యూ చేసుకోవడానికి కూడా పనికొస్తుంది. అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో ఈకేవైసీ చేయించుకోవాలి. ఇది అందరికీ అవసరం ఉండదు. ఎవరికి అవసరమో రేషన్ డీలర్లు చెప్పగలరు. కాబట్టి.. ఓసారి వారినే అడిగితే, క్లారిటీ వస్తుంది.

**జిల్లాలో నత్తనడకన ఈ–కేవైసీ**

ఆహార భద్రత కార్డులకు సంబంధించి జిల్లాలో ఈ-కేవైసీ నత్త నడకన సాగుతోంది. జిల్లాలో పలువురు లబ్ధిదారులు ఎన్నిసార్లు తిరిగినా బయోమెట్రిక్ పూర్తి కావడం లేదు. వేలిముద్రలు పడకపోవడం, ఆధార్ కేంద్రానికి వెళ్లిన ఈ-కేవైసీ కాకపోవడంతో విసిగిపోతున్నారు. వృద్ధుల విషయంలో ఈ సమస్యలు వస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మొదలైన ఈ ప్రక్రియ జిల్లాలో ఇప్పటికీ పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారు. ఆధార్ సమీకరించకపోవడం, బయోమెట్రిక్ ఇబ్బందులు. సాంకేతిక సమస్యలు ఎదురవడం వల్ల ఈ-కేవైసీలో జాప్యం జరుగుతోంది. గత 10 ఏళ్లలో చాలామంది చనిపోయారు. వారి వివరాలు ఇప్పటికీ అప్డేట్ చేయలేదు.

**తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించాలి**

ప్రతి ఒక్కరూ తమరేషన్ డీలర్లను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలి. ఆధార్‌కు సంబంధించి సమస్యలుంటే ముందే పరిష్కరించుకోవాలి. ఇదివరకే ఈ కేవైసీ పూర్తి చేసుకున్న వారు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదు. నిర్లక్ష్యం చేస్తే తర్వాత ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

**– జిల్లా పౌర సరఫరాల అధికారి**

# లగచర్ల భూసేకరణ రద్దు

**వారధి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో సంచలనంగా మారిన లగచర్ల భూ వివాదంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల ఆందోళనలతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. లగచర్ల భూసేకరణ రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు భూసేకరణ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫార్మా విలేజ్ కోసం దుద్యాల మండలం లగచర్లలో భూసేకరణను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది.

# అక్రమ కేసులకు భయపడం

మొదటిపేజీ తరువాయి

ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చామని కాబట్టి ప్రజా సమస్యలపై మాట్లాడుతూనే ఉంటామన్నారు.

**రేవంత్.. ప్రజల గురించి ఆలోచించు..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతోందని, కానీ రేవంత్ రెడ్డి ప్రతి ప్రసంగంలో కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే వాటి గురించి మాత్రం ఆయన మాట్లాడటం లేదన్నారు. కాంట్రవర్సీ ప్రకటనల కంటే పరిపాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పెడుతూ రోడ్లపైకి తెచ్చిందన్నారు. హక్కులను సాధించుకోవడానికి తెలంగాణ ప్రజలు కేసీఆర్ చేపట్టిన దీక్షను స్ఫూర్తిగా తీసుకొని పోరాటాలు చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. స్వతంత్ర పోరాటం తర్వాత శాంతియుతంగా జరిగిన పోరాటం దేశంలో ఏదైనా ఉందంటే అది కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ మహోద్యమమేనన్నారు. రాజ్యాంగపు హక్కులతోనే తెలంగాణ సాధించుకోవాలన్న సంకల్పంతో కేసీఆర్ తెలంగాణ సాధన కోసం ముందడుగు వేశారని వెల్లడించారు. రాజకీయ పంథాతో పాటు పోరాట పంథాను కూడా కొనసాగించాలంటే అది ఆమరణ నిరాహార దీక్ష ద్వారానే సాధ్యమని బలంగా విశ్వసించారని చెప్పారు. అందులో భాగంగానే 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో' అన్న నినాదంతో 2009 నవంబర్ 29న కేసీఆర్ దీక్ష చేపట్టారన్నారు. దీక్ష ప్రారంభించిన రోజు కేవలం తెలంగాణ ప్రజలకే కాకుండా దేశ ప్రజలకే స్ఫూర్తినిచ్చిన రోజు అన్నారు. తెలంగాణ ఉద్యమాన్నే కేసీఆర్ దీక్ష మలుపు తిప్పిందన్నారు. తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారంకోసం, వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు.

# వరి ధాన్యంలో తెలంగాణ టాప్

వారధి న్యూస్, మహబూబ్ నగర్:

స్వతంత్ర భారత దేశంలో ఎన్నడూ ఏ రాష్ట్రంలో పండని విధంగా ఈ వానాకాలంలో తెలంగాణ రాష్ట్రంలో 66.7లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని ఇది ఇప్పటి వరకు ఉన్న జీవిత కాల రికార్డు అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహణలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మూడు రోజుల రైతు పండగ, నవంబర్ 30న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను శుక్రవారం నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. స్టాళ్లను పరిశిలించన అనంతరం నీటి పారుదల శాఖ మంత్రి రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యధికంగా వరి సాగు చేసి దేశంలో మొదటి స్థానం సాధించిందన్నారు. అందుకే రైతులు పండగ చేసుకుంటున్నారని చెప్పారు. రైతులకు మంచి పంటలు పండాయని ప్రభుత్వం సైతం దొడ్డు రకానికి మద్దతు ధరకు కొనుగోలు చేసి, సన్న రకం వరి కి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొంటుందని తెలియజేశారు.

రైతు పండగ ఏర్పాట్లు, స్టాళ్లు చాలా అద్భుతంగా ఉన్నాయని ఇందుకు కారణం వ్యవసాయ శాఖ మంత్రి అనుభవం వారి దక్షత అని కొనియాడారు. రాష్ట్ర పరిస్థితులు ఎలా ఉన్నా ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతి, వ్యవసాయ పక్షపాతి అని అన్నారు. గత పాలకులు రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి అయిదు సంవత్సరాల్లో కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేసిందని, తర్వాత అరకొర రుణమాఫీ చేసి చేతులెత్తేసింది అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 18 వేల కోట్లతో 21 లక్షల మంది రైతుల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన కొంత మంది రైతుల రుణమాఫీ పై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తారని తెలిపారు.

రైతులు చెప్పించే చేస్తాం: మంత్రి తుమ్మల

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులకు అండగా ఉండేందుకు ఏది మంచిదో రైతులే చెప్పాలని, మీ సలహాలు సూచనలు వినడానికే ఈ రైతు సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుల అభిప్రాయం మేరకు వారికి మేలు చేసే పథకాలనే కొనసాగిస్తామని తెలియజేశారు. రైతులు పామాయిల్ సాగు చేయాలని 4 సంవత్సరాలు పెట్టుబడి ప్రభుత్వమే భరిస్తుందని, ఈ నాలుగు సంవత్సరాలు అంతర పంట సాగు చేసి అత్యధిక లాభాలు పొందవచ్చన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో రెండు పామాయిల్ మిల్లులు ఏర్పాటు చేస్తామని, పామాయిల్ పంటను రైతు ఇంటివద్దనే కొంటామని రైతులకు పామాయిల్ సాగుపై భరోసా కల్పించారు. వలస జిల్లాగా పేరు పడ్డ మహబూబ్ నగర్ జిల్లాకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు చాలా ముఖ్యమైనదని దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పూర్తి చేయించాలని సభా ముఖంగా నీటి పారుదల శాఖ మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఎండాకాలం పంట మార్చి లోపల కోతలు ప్రారంభిస్తేనే నూకలు తక్కువ అవుతాయని లేకుంటే బియ్యం నూకల శాతం అధికంగా ఉంటుందన్నారు. అందువల్ల ఎండాకాలం పంటకు నీరు ఎప్పుడూ విడుదల చేస్తారో త్వరగా నిర్ణయం తీసుకోవాలని సహచర మంత్రిని కోరారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసుధన్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశీ క్రిష్ణ, నారాయణ పేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘాల అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కమిషనర్ గోపి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

# షిండే అలక..

మొదటిపేజీ తరువాయి

ఎన్సీపీ అజిత్ పవార్ కలిశారు. అయితే.. ముంబైలో జరగాల్సిన మహాయితి మీటింగ్ ఆకస్మికంగా రద్దు కావడం సంచలనంగా మారింది. దీంతో షిండే అనూహ్యంగా స్వగ్రామం సతారాకు వెళ్లిపోయారు. అత్యవసరంగా షిండే సతారాకు వెళ్లడంతో ఆయన అసంతృప్తిగా ఉన్నారన్న ప్రచారం సాగుతోంది. ప్రభుత్వ ఏర్పాటుపై ఆయన తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సీఎం అభ్యర్థి ఎంపికను అమిత్ షా, మోదీకే షిండే వదిలేసినట్లు తెలుస్తోంది. అయితే సీఎం, డిప్యూటీ సీఎం పదవులపై ఏకాభిప్రాయం వచ్చినా.. మంత్రి పదవుల విషయంలో బేధాభిప్రాయాలు వస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. డిప్యూటీ సీఎంగా ఉండేందుకు షిండే విముఖత చూపుతున్నట్లు తెలుస్తోంది. సీఎంగా ఫడ్నవీస్ పేరు ఖరారు కాగా.. అత్యంత కీలకమైన హోం శాఖను తన దగ్గరే ఉంచుకోవాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ ఎన్సీపీకి ఫైనాన్స్ శాఖను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

షిండే వర్గానికి అర్బన్ డెవలప్‌మెంట్ , పబ్లిక్ వర్క్స్ శాఖను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బీజేపీకి 22 మంత్రి పదవులు, శివసేనకు 12, ఎన్సీపీకి 9 కేబినెట్ బెర్తులు దక్కనున్నట్లు సమాచారం. అయితే.. సీఎం పేరు ప్రకటన మరికొన్ని రోజులు పట్టే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. డిసెంబర్ 2న కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలుస్తోంది. వాస్తవానికి షిండేకే సీఎం పదవి ఇవ్వాలని తొలుత బీజేపీ భావించింది. కానీ అజిత్ పవార్ ఎదురు తిరగడంతో సీన్ రివర్స్ అయ్యింది.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



# సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి..

- శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామి

వారధి న్యూస్ ,బీర్ పూర్ /జగిత్యాల ప్రతినిధి

ప్రపంచంలోనే అత్యుత్తమమైన సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని శ్రీ సత్యానంద ఆశ్రమ స్వామీజీ శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామి అన్నారు.శుక్రవారం బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం వెలిగించిన అఖండ జ్యోతితో మండలంలోని వివిధ గ్రామాలలో లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులతో హిందూ చైతన్య మహా పాదయాత్రను నిర్వహించారు. బీర్పూర్, నరసింహులపల్లి, తుంగూర్, కొలువాయి, తాళ్ల ధర్మారం గ్రామాల గుండా ఈ యాత్ర కమ్మనూరు చేరుకుంది. ఈ పాదయాత్ర వెంట మహిళలు,భక్తులు భజనలతో, భక్తి పాటలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాదయాత్రకు ఆయా గ్రామాల ప్రజలు మంగళ హారతులు ఇస్తూ, స్వామి వారిపై పూల వర్షం కురిపిస్తూ భక్తి శ్రద్ధలతో స్వాగతం పలికి స్వామివారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం కమ్మనూరులో గోదావరి మాతకు చీరే, సారే సమర్పించి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామీజీ మాట్లాడుతూ సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకునే హైందవ ధర్మం సుభిక్షంగా ఉంటేనే ప్రపంచ శాంతి సాధ్యపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించి ప్రతి ఒక్కరు సోదరులమే అనే భావనను పెంపొందించడం కోసం ఈ మహా పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాజిక సమరసతలో భాగంగా గత నెల రోజుల నుండి బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాలను గ్రామాలలోని దళిత బస్తీల్లో నిర్వహించడం జరిగిందన్నారు. కుల, వర్గ, భేదాలు మరిచి మనమంతా హిందువులం అనే భావనను చాటి చెప్పడం కోసం ఇలాంటి చైతన్య యాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు అనేక కుట్రలు జరుగుతున్నాయని, కులం పేరుతో ప్రాంతం పేరుతో, వర్గం పేరుతో, వర్ణం పేరుతో హిందూ సమాజాన్ని చీల్చి తమ పబ్బం గడుపుకునేందుకు దేశంలో ఎన్నో శక్తులు పనిచేస్తున్నాయని, అలాంటి వారి పన్నాగాలను తిప్పి కొట్టి ఈ సమాజాన్ని సంఘటితంగా ఉంచే బాధ్యత హిందూ సమాజంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సమరసతా వేదిక రాష్ట్ర సహ కార్యదర్శి పుల్లూరి రామారావు, కనికరం లచ్చన్న,సంపూర్ణ చారి,భూమారెడ్డి, బీర్పూర్ దేవాలయ ప్రధాన అర్చకులు వొద్దిపర్తి సంతోషాచార్య, వొద్దిపర్తి మధు కుమార్ ఆచార్య, వొద్దిపర్తి సంతోష్ ఆచార్య,సర్థ రవితేజ, గడ్డమీది రామచంద్రం, గర్షకుర్తి రమేష్, బందెల రాజేశం, తాటి నారాయణ,కడారి లక్ష్మీనారాయణ, బోధనపు రాములు, మెండు గంగాధర్, బోరుకాని సత్తన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తా...

- ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

వారధి న్యూస్ ,జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శుక్రవారం దేవాలయ 18 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వామి వారి పడి పూజ కార్యక్రమంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం విప్ ఆధ్వర్యంలో స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి దీక్షపరులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయ 18 వ వార్షికోత్సవం సందర్భంగా పడి పూజలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆలయాన్ని ఏర్పాటు చేసి నేటికీ 18 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆలయ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆలయానికి సంబంధించి కమాన్ నిర్మాణం,ఇతర అంశాలను దృష్టికి తీసుకురావడం జరిగిందని,తప్పకుండా కమాన్ నిర్మాణంతో పాటు ఆలయ అభివృదికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఆ మణికంఠుడి కరుణ కటాక్షాలు నియోజకవర్గ ప్రజానీకం పైన ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు సమస్యలపై నిర్భయంగా పోలీస్ లను సంప్రదించవచ్చు..

- మహిళల రక్షణ కు షీ టీం,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు..
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్..

వారధి న్యూస్ ,జగిత్యాల ప్రతినిధి




మహిళలు,యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ లను సంప్రదించవచ్చని,విద్యార్థినులు, మహిళలు అభద్రత భావానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ భరోసా ఇచ్చారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో షీ టీం ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీం ,తెలంగాణ మహిళ రక్షణ విభాగం చే నూతనంగా రూపొందించిన వాల్ పోస్టర్లను ఎస్పి అవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, బాలికలు,అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వుండాలని సూచించారు.మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని. ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పని చేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన లైంగిక వేధింపులకు, ర్యాగింగ్ లాంటివాటికి వేధింపులకు గురౌవుతున్న మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా ఆకతాయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆకతాయిల పై నిరంతరం షి టీమ్ బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 8712670783, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని, వివరాలు గోప్యంగా ఉంచడతాయని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చందర్, రాములు,ఎస్.బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్సైలు గీత, శ్వేత పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఆర్ ఐ డి గోల్డెన్ జూబ్లీ స్వర్ణోత్సవాలు



- మూడు రోజులపాటు చిన్న నాటి గుర్తులు నెమరు వేసుకున్న ఆర్ ఐ డి పూర్వ విద్యార్థులు

వారధి న్యూస్ , కొల్లాపూర్ :



ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు జరిగిన ఆర్ ఐ డి గోల్డెన్ జూబ్లీ స్వర్ణోత్సవాలు శుక్రవారంతో ముగి సాయి. ఆర్ ఐ డి ఉన్నత పాఠశాల ఆర్ ఐ డి జూనియర్ కళాశాల లకు చెందిన పూర్వ విద్యార్థులంతా ఏకమై కొల్లాపూర్ పట్టణంలో పండగ వాతావరణం సృష్టించా రు. చిన్ననాటి గుర్తులను గుర్తు చేసుకుంటూ మిత్రులను ఆత్మీయంగా పలకరిస్తూ ఆలింగణం చేసుకుంటూ వారి మధుర జ్ఞాపకాలను గుర్తుచేస్తూ మూడు రోజుల కాలాన్ని సాఫీగా సంతోషంగా ఆర్ఐడి పూర్వ విద్యార్థులు గడిపారు.

కొల్లాపూర్ పట్టణంలోని సురభిరాజా బంగ్లాలో జరిగిన ఆర్ ఐ డి గోల్డెన్ జూబ్లీ స్వర్ణోత్సవాలలో మూడవరోజు ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు నా గర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ డాక్టర్ మల్లు రవి మై హోమ్ అధినేత జూపల్లి రామేశ్వరరావు ఢిల్లీ ఐఐటి మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వలిపే రామ్ గోపాల్ రావు ప్రొఫెసర్ జయరామిరెడ్డి సురభి రాజా ఆదిత్య లక్ష్మణరావు లు హాజరయ్యారు. ఆర్ ఐ డి అల్యూమ్ని అధ్యక్షులు డాక్టర్ సాయిప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తులను అనుభవాలను తోటి మిత్రులతో వేదిక నుండి పంచుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.... తన తల్లిదండ్రులు అన్నలు నేర్పిన విలువలతో ఎక్కడ రాజీ పడలేదని జూపల్లి పేర్కొన్నారు సూచించిన బాటలో తల్లిదండ్రులు నేర్పిన జీవిత విలువలతో జీవితంలో రాణిస్తున్నట్లు జూపల్లి పేర్కొన్నారు. ఆర్ ఐ డి గోల్డెన్ జూబ్లీ స్వర్ణోత్సవాలు నిర్వహించి అందరిని కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఈ మధుర క్షణాలు ఎప్పటికీ గుర్తుంటాయి అన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.... ఆర్ ఐ డి పూర్వ విద్యార్థులంతా 60 70 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు పూర్వ విద్యార్థులంతా ఎక్కడెక్కడినుండో వచ్చి నియోజకవర్గ అభివృద్ధి కోసం బాటలు వెయ్యడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు కొల్లాపూర్ అభివృద్ధి కోసం తన ఎల్లప్పుడూ ముందుగా ఉంటానని ఎంపీ మల్లురవి పేర్కొన్నారు. మై హోమ్ అధినేత డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు మాట్లాడుతూ... కొల్లాపూర్ నియోజక ప్రజలకు విద్యార్థులకు మంచి చేయాలని తపనతో కృషితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని భవిష్యత్తు రోజుల్లో ఈ ప్రాంత ప్రజలకు అంతా మంచి జరుగుతుందని ఇక్కడి విద్యార్థులకు ఉన్నతమైన చదువులు అందిస్తామన్నారు. ఆర్ ఐ డి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ... మూడు రోజుల పాటు నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు హాజరైన పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభావేదికపై ఉపాధ్యాయులకు విద్యార్థులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి ఫోటోలు దిగి చివరి రోజు సంతోషంగా వేడుకలు పలికారు..

# ఫుడ్ పాయిజన్‌వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

వారధి, స్టేట్ బ్యూరో:



హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనల్లో కుట్రకోణం దాగిఉందని, దీని వెనుక బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని మంత్రి ఆరోపించారు. శుక్రవారం నాడు మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ , ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్పీ గతంలో గురుకులాల కార్యదర్శిగా పని చేశారని తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నారని అన్నారు. దళిత ఓటర్లను మళ్లించేందుకు ఆయనను ఓ పావుగా కేసీఆర్ వాడుకున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో హాస్టల్ భోజనాల్లో పురుగులే కాదు కప్పలు కూడా వచ్చాయన్నారు. సంక్షేమ హాస్టళ్లను ఏనాడూ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రతి ఘటనపై విచారణ చేస్తామని, దోషులెవరో తేల్చుతామని మంత్రి స్పష్టం చేశారు.

మాజీ మంత్రి కేటీఆర్ తమ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్‌ది థర్డ్ ప్లేస్ అని, అందుకే ఆయన మానసికంగా ఆందోళన చెందుతున్నారని కొండా సురేఖ తెలిపారు. కవిత జైల్లో ఉన్నప్పుడు కేటీఆర్ హ్యాపీగా ఉన్నాడని, చెల్లి జైలు నుంచి బయటకు రావడంతో ఇప్పుడు రకరకాల వార్తలు బయటకు వస్తున్నాయని అన్నారు. కేటీఆర్ చేస్తున్న పనులకు బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ట దిగజారిపోతుందని దీంతో కేసీఆర్ సైతం కవితకు ప్రముఖ స్థానం ఇవ్వబోతున్నారనే ప్రచారం జరుగుతున్నదని అన్నారు. కేసీఆర్ కుటుంబంలో కవిత హరీష్‌రావు ఒక్కటి అయ్యారని చర్చ జరుగుతోందని మంత్రి తెలిపారు. జైలుకు పోవాలని కేటీఆర్‌కు ఉబలాటంగా ఉన్నట్లుందని... సరైన ఆధారాలు దొరికినప్పుడు జైలుకు పంపుతామన్నారు. సమయం వచ్చినప్పుడు జైలుకు కచ్చితంగా పోతావు కేటీఆర్... ఆధారాలు రాగానే కవిత జైలుకు వెళ్ళింది. కేటీఆర్ కూడా వెళ్తాడు. కేటీఆర్ మాత్రమే కాదు కవిత కేసీఆర్ కూడా జైలుకు వెళ్తారని తెలిపారు.

**బాలిక మృతి బాధాకరం..**


సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక ఒక విద్యార్థిని చనిపోయిందని, అది కూడా బాధకరమని అన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం కల్పించినప్పటికీ దురదృష్టవశాత్తు చనిపోయిందని తెలిపారు. బాలిక మృతి విషయాన్ని బీఆర్ఎస్ తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని ప్రయత్నిస్తోందని.. ఆమె మృతిపై రాజకీయాలు చేయడం తగదని సూచించారు.

# వనపర్తి జిల్లా కళాకారుల అధ్యక్షునిగా ఉమా మహేశ్వర్

వారధి న్యూస్, పెబ్బేరు:



వనపర్తి జిల్లా కళాకారులనూతన కమిటీని పెబ్బేరు మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఎన్నుకున్నారు. తెలంగాణ నాటక సమాజ సమైక్య రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్వసా రాజు, బాగన్న గౌడ్ , నారయణ ,సలీమ్ ల సమక్షంలో నూతన అధ్యక్షులు లక్కాకుల ఉమామహేశ్వర్ ను ఏకగ్రివంగా ఎన్నుకున్నారు. సంధర్భంగా అయన మాట్లాడుతూ అతి ప్రాచీన కాలం నుండి నేటి వరకు నాటక రంగాన్ని వేదిక మీద నిలబెట్టడానికి ఎంతోమంది కళాకారులు తమ వంతుగా కృషి చేసి నాటక రంగాన్ని ఇప్పటికీ జీవకల ఉట్టి పడే విధంగా కష్టపడుతున్న ఈ తరుణంలో తాను కూడా కళమాతల్లి ముద్దుబిడ్డగా నాటక రంగాన్ని అంచలంచలుగా విభిన్న వేదికల పైన నిలబెట్టడమే కాకుండా గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి యువతను నాటక రంగం వైపు పరిగెత్తే విధంగా ప్రయత్నం చేస్తానని యువతకు చేయూత అందించి ముందుకు నడిపిస్తానని , నాటి నాటక రంగమే నేటి సినిమా రంగం అని నిరూపిస్తానని తెలిపారు. కార్యదర్శి గంగన్న యాదవ్, కోశాధికారి బి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా పెద్దికోట్ల సీతారవెంకటేశ్వర్లు , సమన్వయకర్త లుగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమాల్లో మౌలాజి రావు, మౌలానా,రాములు, చిట్టిబాబు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కళాకారులు పాల్గొన్నారు.



# ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

వారధి న్యూస్ _ఆత్మకూర్.,

ఆత్మకూరు మండల పరిధిలోని తిపుడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులు సిబ్బందితో సమావేశమై పలు రికార్డులను పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఝాన్సీ ఆధ్వర్యంలో ఎంహెచ్ఎన్ ప్రోగ్రాం నిర్వహణ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడే రైతు వేదికలకు రైతులు పెద్ద సంఖ్యలో తరలి రావాలి..

- రుణమాఫీ పై రైతులు ఆందోళన పడొద్దు.
- రైతులు విక్రయించిన 72.101. మెట్రిక్ ధాన్యానికి రూ. 645.28 కోట్లు చెల్లింపు..
- కాంగ్రెస్ ప్రభుత్వమే రైతు ప్రభుత్వం..
- ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్




వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి

మహబూబ్ నగర్ లో శనివారం జరుగుతున్న రైతు పండుగ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారని, జగిత్యాల జిల్లాలో ఎంపిక చేసిన రైతు వేదికల ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రతి ఒక్క రైతు వినాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లతతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన రైతు వేదికలకు రైతులంతా పెద్ద సంఖ్యలో హాజరుకావాలని, ముఖ్యమంత్రి ప్రసంగాన్ని శ్రద్ధగా వినాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు ప్రణాళికలు ముఖ్యమంత్రి ప్రకటిస్తారని తెలిపారు. రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని, ఇందు కోసమే మహబూబ్ నగర్ లో పెద్ద ఎత్తున రైతు పండుగ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

**జిల్లాలో ఇప్పటివరకు విక్రయించిన**

72.101.మెట్రిక్ ధాన్యానికి రైతులకు 645.28. కోట్ల డబ్బులు చెల్లించామని తెలిపారు. జిల్లాలో మొదటి విడత 35541 మంది రైతులకు రూ.188.36 కోట్లు, రెండో విడుత 17903 రైతులకు రూ. 169.11 కోట్లు, మూడో విడుద కింద ,12526 మంది రైతులకు రూ. 155.33 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు 65,970 మంది రైతులకు రూ.512.81 కోట్ల రుణమాఫీ జరిగిందని చెప్పారు. జిల్లాలో వివిధ కారణాల వల్ల రుణమాఫీ కాలేకపోయినా, సాంకేతిక కారణాల వల్ల డబ్బులు పడని రైతుల నుండి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఫిర్యాదులు స్వీకరించారని పేర్కొన్నారు. వివిధ కారణాలతో 19,464 మందికి రుణమాఫీ జరగలేదని వీరితోపాటు రెండు లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. వీరి నుండి కూడా అధికారులు ఫిర్యాదులు స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల వరంగల్ లో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రుణమాఫీ జరగని రైతులందరికీ త్వరలో రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నదని చెప్పారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారని తెలిపారు. జిల్లాలో రుణమాఫీ జరగని రైతులందరికీ రుణమాఫీ అవుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో సుమారు 75% మంది రైతులకు రుణమాఫీకి అర్హత ఉందని, రెండు లక్షల పైన రుణమున్న వారికి కూడా కలిపితే 75% మంది రైతు సోదరులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. రైతులందరికీ రుణమాఫీ జరిగేలా శాయా శక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసమే ఉన్నదని, రైతుల కోసమే పనిచేస్తుందని స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ లో జరిగే ముఖ్యమంత్రి సభకు సంబంధించిన ప్రసంగాన్ని ఎంపిక చేసిన రైతు వేదికల వద్ద ప్రతి ఒక్క రైతు వినాలని ఎమ్మెల్యే కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, డీఎస్ఓ జితేందర్ రెడ్డి, డి.ఎం ఓ, జితేందర్, జిల్లా వ్యవసాయ అధికారి, సివిల్ సప్లై ,అధికారులు, ఎల్.డి.ఎం రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్పమహా పడిపూజ కార్యక్రమం.

వారధి న్యూస్ _ఆత్మకూర్., ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమం తాండూర్ సుదర్శన్ శెట్టి స్వగృహంలో జరిగినది.ఈ అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం స్వాములకు బిక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ పరిసర ప్రాంతాల్లోని అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, గోపాలకృష్ణ గురుస్వామి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

వారధి న్యూస్, పెబ్బేరు:

పెబ్బేరు పెబ్బేరు ఉమ్మడి మండల గ్రామీణ వైద్య సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా కేఎం భాష, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కోశాధికారి పెరుమాళ భాస్కర్, ప్రచార కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షుడు కెఎం భాష తెలిపారు. ఎన్నికల పరిశీలినుగా సీనియర్ వైద్యులు మధుసూదన్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వామి నాయుడు వివిధ మండలాల అధ్యక్షులు పెబ్బేరు ఉమ్మడి మండల గ్రామీణ వైద్యుల సభ్యులు పాల్గొన్నారు.




## విలేకరుల పేరుతో డబ్బులు డిమాండ్

- ఇరువురు నకిలీ విలేకర్లు అరెస్ట్
- కారు, బైక్, రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం
- మెట్ పెల్లి సి.ఐ నిరంజన్ రెడ్డి.

వారధి న్యూస్ ,జగిత్యాల ప్రతినిధి

మెట్ పెల్లి సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ మండలం సాతారం గ్రామానికి చెందిన ఓ కిరాణషాపు యజమాని దగ్గర, విలేకర్లమని చెప్పి రూ.4 వేలు తీసుకున్న ఇద్దరు నకిలీ విలేకర్లను అరెస్ట్ చేసినట్లు మెట్ పెల్లి సిఐ. నిరంజన్ రెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మల్లాపూర్ మండలం సాతారాం గ్రామానికి చెందిన చౌడారపు వెంకటరమణ అనే వ్యక్తి, గత ఆదివారం రోజున కిరాణ సామానులు కొనుగోలు చేయడానికి తన కారులో మెట్పల్లికి వచ్చాడు.సామాన్లు కొనుగోలు చేసి తిరిగి తన స్వగ్రామానికి కారులో వెళ్తున్న సమయంలో,గుండమీద శేఖర్ అనే వ్యక్తి తన కారులో స్పీడుగా వచ్చి, మండలంలోని వేంపేట గ్రామ శివారులో గల వేంకటేశ్వర ఫంక్షన్ హాలు దగ్గర వెంకటరమణ కారును ఆపి, తాను రిపోర్టర్ అని చెప్పి కారులోగల సామాన్లను చిందరవందర చేశాడు.పోలీస్ స్టేషన్ కు వెళ్దామని చెప్పి వెంకటరమణను తన కారులో ఎక్కించుకుని మెట్పల్లి బస్టాండ్ దగ్గర తన కారును ఆపి, యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ రాంగిరి కార్తిక్ కి ఫోన్ చేసి పిలిపించాడు.అక్కడికి వచ్చిన కార్తిక్, శేఖర్ తో కలిసి పది వేల రూపాయలను వెంకటరమణను డిమాండ్ చేశారు. గత్యంతరం లేక బాధితుడు తన ఫోన్ లో ఉన్న రూ.4 వేలు ఫోన్ పే చేసాడు.అదే సమయంలో ఈ విషయాన్ని ఎవ్వరికైనా చెబితే చంపుతామని ఆ ఇద్దరు నకిలీ రిపోర్టర్లు బెదిరించారు. దాంతో, చేసేదేమి లేక అక్కడి నుండి వెళ్లిపోయిన వెంకటరమణ తన భార్యకు, మిత్రులకు విషయం చెప్పడంతో, అతనికి ధైర్యం చెప్పి, మెట్పల్లి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇప్పించారు. వెంటనే పోలీసులు కేసు నమోదు చేసుకుని,కచ్చితమైన సమాచారం మేరకు ఇద్దరు నిందితులు రిలయన్స్ పెట్రోల్ బంక్ దగ్గర ఉన్నారని తెలుసుకుని, అక్కడకు వెళ్లి శేఖర్, కార్తీక్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో వారి నుండి రెండు సెల్ ఫోన్ లు, ఒక కారు, ఒక బైకును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అలాగే వీరద్దరు వ్యక్తులను నకిలీ రిపోర్టర్లుగా గుర్తించినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇక నుండి ఎవరైనా నకిలీలు విలేకర్లమని చెప్పి డబ్బులు వసూళ్లకు పాల్పడుతే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. సి.ఐ వెంట మెట్ పెల్లి ఎ.ఎస్. ఐ సతీష్ ఉన్నారు.

## సంక్షేమ వసతి గృహాలను ప్రభుత్వ అధికారులు తనిఖీ నిర్వహించాలి

- బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి. బి. దాస్

వారధి న్యూస్ , కొల్లాపూర్ :



ప్రభుత్వ పరంగా కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాలను నిత్యం ప్రభుత్వ అధికారులు సందర్శించాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి బి దాసు కోరారు. శుక్రవారం
కొల్లాపూర్ లో ఆర్డిఓ భ న్సీ లాల్ కు బి ఎస్ ఎఫ్ ఐ నాయకులు లికిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా , బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బి.దాస్ మాట్లాడుతూ.... సంక్షేమ హాస్టల్ లను అధికారులు తనిఖీ చేయాలరని అలాగే ప్రభుత్వ , గురుకుల పాఠశాలలో వరుసగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవుతుందని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అలాగే ఇటీవలే ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన శైలజ కుటుంబానికి 10 లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని , గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న ప్రవీణ్ కుటుంబానికి 10 లక్షలు ,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వీడాలని తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . విద్యార్థుల ప్రాణాలు పోతే తప్ప స్పందించరా అంటూ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించిందని దీన్నిబట్టి ప్రభుత్వం , అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో మనం అర్థం చేసుకోవచ్చని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ అధ్యక్షుడు. కె .గణేష్ పాల్గొన్నారు

## రైతు సదస్సుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వారధి న్యూస్, వనపర్తి :



నవంబర్ 30న మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండగ సంబరాల సదస్సుకు జిల్లా నుంచి బయలుదేరే రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.
శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి రైతు పండుగ సంబరాలకు తరలి వెళ్లే రైతులకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.
కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 30న మహబూబ్నగర్లో నిర్వహించే రైతు పండుగ సంబరాలకు సీఎం ఏ రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో, సదస్సుకు బయలుదేరే రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామాల నుంచి రైతులు బయలు దేరేందుకు బస్సులో ఏర్పాటు చేయాలని, వారికి ప్రయాణానికి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇందుకోసం ఎంపీడీవోలు, ఎంఏవోలు నోడల్ అధికారులుగా ఉంటారని ఆదేశించారు. రైతులకు మధ్యాహ్న భోజనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా, సదస్సును విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
సమావేశంలో జెడ్పిసిఓ యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి, డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఆర్టీసీ డిఎం, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో ఆహారం అందించాలి

- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

వారధి న్యూస్, వనపర్తి :

ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ బాలుర ఏ & బి వసతి గృహాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంట చేసేటప్పుడు తర్వాత వంటగదిని శుభ్రపరచుకోవాలని వంట చేయుటకు, త్రాగడానికి ఫిల్టర్ నీళ్లు మాత్రమే వాడాలని బియ్యం, కూరగాయలు ఇతర సరుకుల నాణ్యతా విషయంలో రాజ పడొద్దు అన్నారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు విద్యార్థులను కన్నబిడ్డల్లా మాదిరిగా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ప్రతి రోజు స్టోర్ రూమ్, కిచెన్ ను వసతి గృహ సంక్షేమ అధికారి పరిశీలించాలని, వంటకు వాడే వస్తువులు నాణ్యత లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు ఆహారం వండిన తర్వాత ఆ భోజనం ఆహార కమిటీ సభ్యులు తిన్న తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. ఆహారం అందించే విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. ఆంజనేయులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం ప్రోగ్రాం సందర్భంగా ముందస్తు చర్యలు...

-పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్....

వారధి న్యూస్, గోదావరిఖని :

డిసెంబర్ 04న. ముఖ్యమంత్రి కార్యక్రమంలో గ్రూప్4తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన 9వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రలను అందజేయనున్నారు. దానిలో భాగంగా పెద్ద కల్వల లో సీఎం సభ ఏర్పాట్లకు సంబందించి, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి సభ వేదిక ప్రాంతం, స్టేజ్ ఏర్పాటు, హెలిప్యాడ్, విఐపి , జనరల్ పార్కింగ్ స్థలాలు, ఎక్కడ ఎక్కడా బ్యారికేటింగ్ ఏర్పాట్లు, ప్రజలు సభకు వచ్చే మార్గాలను సందర్శించి, పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టాలని, అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.
కార్యక్రమంలో ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ రావు, మల్లేష్ లు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





## గంగ పుత్రులకు ప్రభుత్వం అండగా ఉంది

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్..**

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి

గంగ పుత్రులకు ప్రభుత్వం అండగా ఉందని,సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం మత్స్యకారులకు జగిత్యాల జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యం లో 100% సబ్సిడీతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లలను కండ్లపెల్లి చెరువు వద్ద ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆప్ క్లోస్ చేయటం వల్ల కొన్ని చెరువుల్లో చేప పిల్లలను వదలకపోవడం,గంగ పుత్రులు తన దృష్టికి తీసుకురాగా వెంటనే కమిషనర్ తో మాట్లాడి ఆప్ ఓపెన్ చేసి చేప పిల్లలను పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం లో చల్ గల్,తిప్పన్న పెట్ ,తక్కల పల్లి చేరువులో చేప పిల్లల కార్యక్రమం ఉందని తెలిపారు.ప్రభుత్వం గంగ పుత్రులకు అండగా ఉందని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.గత ప్రభుత్వ పథకాలకు తోడుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పథకాలకు అమలు చేస్తున్నారని అన్నారు. గల్ఫ్ కార్మికులు, గంగా పుత్రులు,రైతులు ,మహిళలు అన్ని వర్గాల ప్రజలకి అభివృద్ధి,సంక్షేమం పని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,ఎంపీడీవో రమాదేవి,గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుమ్మ్ ల అంజయ్య,కట్లకుంట శంకర్, ఆరుముళ్ళ గంగారాం, ఆరుముళ్ళ పవన్, జుంభర్తీ రాజ్ కుమార్,ధుమలా రాజ్ కుమార్, ప్రభాత్ సింగ్ ఠాగూర్,చిట్ల మనోహర్, క్రాంతి, సతీష్,దేవేందర్, జుంభర్తీశంకర్,ఉమెందర్,గుమ్మాల శంకర్,పోచయ్య, గంగా రాజం, పాల్గొన్నారు.





# ఘనంగా 'దీక్షా దివస్

- తెలంగాణ తల్లి చిత్రపటానికి అమరవీరుల స్తూపానికి పూలమాలతో ఘనంగా నివాళులు
- కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం
- పద్మ దేవేందర్ రెడ్డి

వారధి న్యూస్ మెదక్ జిల్లా బ్యూరో

ఘనంగా దీక్ష దివాస్ కార్యక్రమంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి అమరవీరుల స్థూపానికి పూలమాలలతో ఘనంగా శుక్రవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి.జగపతి మల్లికార్జున గౌడ్, నాయకులు తిరుపతి రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ. అంజనేయులు, బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలసి 'దీక్షా దివాస్'ను ఘనంగా నిర్వహించారు.

ముందుగా అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి, చిత్రపటానికి అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి పాలాభిషేకం చేశారు, దీక్ష దివాస్ వద్ద ఉద్యమం సమయంలో చేసిన పోరాటాల చిత్రపటాల గ్యాలరీని ప్రారంభించి ఫోటోలను వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారు ప్రాణాలకు తెగించి కొట్లాడారని అన్నారు. 2009లో నవంబర్ 29న 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో' అన్న దృఢ సంకల్పంతో ఆమరణ నిరాహారదీక్షకు నాటి తెలంగాణ ఉద్యమ నేత, నేటి మాజీ సీఎం కేసీఆర్ పూనుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు . కేసీఆర్ గారి దీక్షతో తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది అన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... నాడు కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి.. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగానికి తెగించిన సందర్భాన్ని తెలంగాణ గడ్డ ఎన్నటికీ మర్చిపోలేదన్నారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్షా దివాస్ నిలుస్తుందన్నారు. 2009 నవంబర్ 29వ తేదీన కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందని తెలిపారు. ఈ దీక్ష యావత్ భారతదేశ రాజకీయ వ్యవస్థను కదిలించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసిందన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి. జగపతి మల్లికార్జున గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. కృష్ణారెడ్డి,నాయకులు కంత రెడ్డి తిరుపతి రెడ్డి ,మాజీ గ్రంధాలయ చైర్మన్ చంద్ర గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల. ఆంజనేయులు, కో కన్వీనర్లు. కృష్ణ గౌడ్ లింగారెడ్డి, జుబేర్ అహ్మద్ ,మెదక్ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీనివాస్,భీమరి కిషోర్, జయరాజు,మాజీ కౌన్సిలర్ చంద్రకళ,మెదక్ నర్సాపూర్ నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్ లు మాజీ జెడ్పీటీసీలు ఎంపీపీలు, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బొటానికల్ గార్డెన్ ను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ ఆఫీసర్లు

వారధి న్యూస్, జడ్చర్ల :

స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల, జడ్చర్ల లో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను అల్ ఇండియా సర్వీసెస్ లో శిక్షణ పొందుతున్న 5 గురు ట్రైనీ ఐఏఎస్ ఆఫీసర్లు సందర్శించారు. వీరికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద పూల బొకేతో స్వాగతం పలికారు. అనంతరం గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య గార్డెన్ లోని వివిధ భాగాలను తిప్పి చూపించారు. గార్డెన్ విద్యార్థులే ఏర్పాటు చేశారని, దాని బాగోగులు కూడా విద్యార్థులే చేసుకుంటున్నారని తెలుసుకున్న ఆఫీసర్లు ఆశ్చర్యచకితులయ్యారు. అతి తక్కువ నీటితో 5 ఎకరాల గార్డెన్ ను పెంచుతున్న తీరును అభినందించారు. గార్డెన్ లోని ఔషదమొక్కలు, అంతరించి పోతున్న అరుదైన మొక్కలను చూసి సంతోషించారు. అదేవిధంగా గార్డెన్ కు అనుబంధంగా ఉన్న జీవవైవిధ్య పరిశోధనా మరియు విద్యా కేంద్రాన్ని సందర్శించి అక్కడ భద్రపరచిన అతిపెద్ద జెర్రిపోతు కుబుసాన్ని, ఇటీవల జడ్చర్ల పరిసర ప్రాంతాల్లో పట్టుకున్న పాములను చూసి ఆనందపడ్డారు. విద్యార్థులే పాములను సంరక్షిస్తూ ప్రజలకు మేలుచేయడం చాలా అరుదైన అంశం అని కొనియాడారు. వీటన్నిటికీ కరణభూతమైన డా. సదాశివయ్య ను అభినందించారు. అనంతరం గార్డెన్ లో మొక్క నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా నర్మద, శ్రీనివాసులు, డా. సదాశివయ్య, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## బ్యాంక్ సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- స్టేట్ కోఆర్డినేటర్ అశోక్

వారధి న్యూస్, వనపర్తి :

బ్యాంకుల్లో అందించే సేవలు ప్రతి ఒక్కరూ విశ్వసించదగినవని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డీఎం) కౌశల్ కిషోర్ లు చెప్పారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనల మేరకు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉద్యోగులందరికీ ఆర్థిక అక్షరస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ బ్యాంకుల్లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే పొదుపులతోనే సాధ్యపడుతుందన్నారు. ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాల ద్వారా ఉండే లబ్దిని వివరించారు. 20 రూపాయలతో కూడిన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజనతో బీమా చేయించుకుంటే ఆపద సమయాల్లో బాధిత కుటుంబాలకు రూ.2లక్షల వరకు ప్రమాద భీమా సొమ్ము అందుతుందన్నారు. భీమా చేయించుకొని ధీమాగా ఉండాలని అన్నారు. స్మార్ట్ఫోన్ ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ భద్రత, డిజిటల్ సేవలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు డిజిటల్ లావాదేవీల పద్ధతులతో పాటు, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై ఖాతాదారులకు వివరించారు.సమావేశంలో అసిస్టెంట్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయి, ఎస్ ఎస్ టి డిస్టిక్ కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి, అన్ని జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## దేశంలోనే శక్తివంతమైన మహిళామణి అహల్య దేవి...

- సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ

వారధి న్యూస్ ,జగిత్యాల ప్రతినిధి

భారతదేశంలోనే శక్తివంతమైన మహిళామణి,రాణి అహల్య దేవి అని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ అన్నారు.శుక్రవారం అహల్యా భాయ్ హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఆమె జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు.వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అప్పాల ప్రసాద్ జీ మాట్లాడారు.1767 నుండి 1795 వరకు ఇండోర్ రాజ్యాన్ని పరిపాలించిన అహల్య బాయి హోల్కర్ గొప్ప పరిపాలనా దక్షురాలే కాకుండా చత్రపతి శివాజీ మహారాజ్, శంకరాచార్య లో ఉన్న విశాల దృష్టి, ఆర్య చాణక్యుని పాలనా, దౌత్య నీతులను పునికిపుచ్చుకొని రాజ్యపాలన సాగించిందన్నారు.12 ఏళ్ల వయస్సులోనే పెళ్లి అయిన అహల్య బాయి అనతికాలం లోనే భర్తను, మామను, కూతురుని కోల్పోయి విషాదంలో ఉన్నప్పటికీ 33 సంవత్సరాల పాటు రాజ్యపాలన సాగించిన ధీరవనిత అహల్య భాయ్ హోల్కర్ అని అన్నారు. కేవలం రాజ్య విస్తరణకు, శాంతి భద్రతలను కాపాడడానికే పరిమితం కాకుండా సమాజం సుభిక్షంగా ఉండడానికి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించడానికి ఆమె ఎనలేని కృషి చేసిందన్నారు. మహిళలను ఉపాధి రంగంలో ప్రోత్సహిస్తూ మహిళా సాధికారతకు కృషి చేయడమే కాకుండా మహిళలను సైన్యంలో కూడా చేరడానికి ప్రోత్సహించిందన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు బదరీనాథ్, కేదారినాథ్, యమునోత్రి, గంగోత్రి లలో అనేక సౌకర్యాలు కల్పించడమే కాకుండా యాత్రికులకు వసతి గృహాలను నిర్మాణం చేసిందన్నారు. విదేశీ దురాక్రమణదారులచే ధ్వంసమైన కాశీ విశ్వనాథ మందిర్, సోమనాథ దేవాలయం, శ్రీశైల మల్లికార్జున దేవాలయాలను పునరుద్ధరించిందన్నారు. భారతదేశ చరిత్రకు వన్నె తెచ్చిన అహల్యాబాయ్ హోల్కర్ జీవిత చరిత్ర ను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరస్తా వేదిక విభాగ్ కార్యదర్శి రామారావు, భూమారెడ్డి, సూర్యనారాయణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ గ్రివియన్స్ బాక్స్ ఆవిష్కరణ

వారధి న్యూస్, పెబ్బేరు: వనపర్తి జిల్లా జి సి డి ఓ సుభలక్ష్మి విద్యార్థినులకు ఆత్మ రక్షణపైన , అమ్మాయిల వ్యక్తి గత ఇబ్బందుల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సలహాలు సూచనలు ఇచ్చారు. శుక్రవారము ఆదర్శ పాఠశాలలో అమే మాట్లడుతూ అమ్మాయిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన ప్రిన్సిపాల్ కు కానీ అందుబాటులో ఉన్న మహిళా ఉపాధ్యాయులకు తెలియజేయాల్సిందిగా పేర్కొన్నారు. అమ్మాయిలు చెప్పుకోలేని సమస్యలు ఏవైనా వుంటే ఫిర్యాదుల పేటికలో ఒక ఉత్తరం రూపంలో రాసి వేయాల్సిందిగా చెప్పారు. ఆ తర్వాత గ్రీవియెన్స్ బాక్స్ ను ఆవిష్కరించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్ మాట్లాడుతూ 21 వ శతాబ్దంలో అమ్మాయిలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారనిఆదర్శ పాఠశాలలో ఆత్మనిర్బర భారత్ లో భాగంగా జరుగుతున్న కరాటే తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికలకు సమస్యలు వుంటే ఉపాధ్యాయులకు చెప్పాలని తక్షణమే వాటిని పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంగమ్మ , విజయలక్ష్మి , సుమిత్ర ,నాగమణి ,కమలాకర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం...

వారధి న్యూస్, గోదావరిఖని :

. స్థానిక గాంధీ నగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు..

అనంతరం నాయకులను ఉద్దేశించి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,డిసెంబర్ 4న. 2024 బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే నిరుద్యోగ విజయోత్సవ సభకి ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, డివిజన్ నుండి భారీ సంఖ్యలో ప్రజలను తరలించడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని,

రామగుండం నియోజకవర్గంలో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి సభా వేదిక నుండే వర్చువల్ గా ప్రారంభిస్తారని, అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నమోదుకు డిసెంబర్ 9, 2024వరకు గడువు పొడిగించారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరొక్కసారి పెద్దఎత్తున నమోదు చేయించాలని ఆదేశించారు.ఈ సమావేశ కార్యక్రమంలో నగర మేయర్, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com



# భద్రత ఏర్పాట్లు పూర్తి :జిల్లా ఎస్పీ పి డి జానికి ఐపిఎస్

వారధి న్యూస్ మహబూబ్ నగర్,

మహబూబ్‌నగర్ జిల్లాలో రైతు దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను సమర్ధవంతంగా నిర్వహించేందుకు మల్టీ జోన్II ఐజి సత్యనారాయణ, ఐపీఎస్ గారు మరియు జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ పర్యటన ప్రదేశం, హెలి ప్యాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. వాసవి కన్వెన్షన్ హాల్ నందు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఐజి మాట్లాడుతూ ప్రతి పోలీసు అధికారి మరియు సిబ్బంది తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలి. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా జరిగేలా అందరూ కృషి చేయాలని సూచించారు. విభాగాల వారీగా బాధ్యతలు కేటాయించడంపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేసారు. రైతులు మరియు ప్రముఖులకు ప్రత్యేక ప్రాధాన్యం, భద్రతా ఏర్పాట్లలో సమన్వయానికి కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేయడం. శాంతిభద్రతల పరిరక్షణ, ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టడం. ఈ పర్యటన ప్రజలకు సాఫల్యంగా ముగిసేలా



ప్రతి ఒక్కరు తమ పాత్రలో నిబద్ధతతో వ్యవహరించాలని ఐజి గారు సూచించారు. పార్కింగ్ స్థలాలు మరియు ట్రాఫిక్ డైవర్షన్ కామారెడ్డి, జనగామ, మేడ్చల్ మల్కాజిగిరి, సూర్యాపేట, ఖమ్మం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మెదక్, సంగారెడ్డి, నల్గొండ, వికారాబాద్, రంగా రెడ్డి మీదుగా హైదరాబాద్ నుండి జడ్చర్ల వైపు వచ్చే వాహనాలు జతీయ రహదారి 44 లో జడ్చర్ల ఫ్లై ఓవర్ ఎక్కకుండా ఎడమవైపు లొ కిందకు దిగి, ఫ్లై ఓవర్ క్రింద రైట్ టర్న్ తీసుకొని మహబూబ్ నగర్ రూట్ లో వచ్చి పిస్తా హౌస్ దగ్గర బై పాస్ లో లెఫ్ట్ టర్న్ తీసుకుని, బై పాస్ ఎండ్ లో లెఫ్ట్ టర్న్ తీసుకొని భూత్పూర్ రోడ్డు లో నేరుగా వస్తూ కొత్త కలెక్టరేట్, మీదుగా అమిస్తాపూర్ శివారులో ఉన్న గిరిధారి వెంచర్ ఎదురుగా వున్న పార్కింగ్ I లో నిలుపవలెను.

మక్తల్, నారాయణపేట నుండి మహబూబ్ నగర్ కి వచ్చే వాహనాలు 1 టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర రైట్ టర్న్ తీసుకొని, నేరుగా భూత్పూర్ వైపు వస్తూ కొత్త కలెక్టరేట్, మీదుగా అమిస్తాపూర్ శివారులో ఉన్న గిరిధారి వెంచర్ ఎదురుగా వున్న పార్కింగ్ I లో నిలుపవలెను. నాగర్ కర్నూల్ నుండి మహబూబ్ నగర్ వైపు వచ్చే వాహనాలు,

జడ్చర్ల ఫ్లై ఓవర్ కిందనుండి మహబూబ్ నగర్ వైపు వచి పిస్తా హౌస్ దగ్గర బై పాస్ లో లెఫ్ట్ టర్న్ తీసుకుని, బై పాస్ ఎండ్ లో లెఫ్ట్ టర్న్ తీసుకొని భూత్పూర్ రోడ్డు లో లెఫ్ట్ వైపుకు టర్న్ తీసుకొని కొత్త కలెక్టరేట్, మీదుగా అమిస్తాపూర్ శివారులో ఉన్న గిరిధారి వెంచర్ ఎదురుగా వున్న పార్కింగ్ I లో నిలుపవలెను.

మహబూబ్ నగర్ నుండి వచ్చే వాహనాలు 1 టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర వచ్చాక నేరుగా బూత్పూర్ వైపు వస్తూ కొత్త కలెక్టరేట్, మీదుగా అమిస్తాపూర్ శివారులో ఉన్న గిరిధారి వెంచర్ ఎదురుగా వున్న పార్కింగ్ I లో నిలుపవలెను.

గద్వాల నుండీ వచ్చే వాహనాలు, జాతీయ రహదారి 44 నందు భూత్పూర్ ఫ్లై ఓవర్ దిగగానే వెంటనే లెఫ్ట్ టర్న్ తీసుకుని బూత్పూరు పార్కింగ్ 2 నందు నిలుపవలెను.

A.వనపర్తి నుండి కొత్తకోట మీదుగా వచ్చే వాహనాలు బుత్పూర్ ఫ్లై ఓవర్ దిగగానే వెంటనే లెఫ్ట్ టర్న్ తీసుకుని భూత్పూర్ పార్కింగ్ 2 నందు నిలుపవలెను.

B.వనపర్తి నుండి బిజినపల్లి మీదుగా వచ్చే వాహనాలు బుత్పూర్ ఫ్లై ఓవర్ దిగగానే వెంటనే లెఫ్ట్ టర్న్ తీసుకుని బూత్పూరు పార్కింగ్ 2 నందు నిలుపవలెను. జనరల్ ట్రాఫిక్ భూత్పూర్ మీదుగా మహబూబ్నగర్ వెళ్ళే వాహనాలన్ని కూడా తేదీ 30112024 నాడు మధ్యహ్నం 1 గంట నుండి సాయంత్రం 8 గంటల వరకు భూత్పూర్‌మహబూబ్నగర్ రూట్ లో జడ్చర్ల మీదుగా డైవర్షన్ తీసుకోవాలి, అలాగే మహబూబ్ నగర్ బూతపూర్ రూట్ వెల్లె వాహనలు బైపాస్, పిస్తహౌస్, జడ్చర్ల మీదుగా డైవర్షన్ తీసుకోవాలి.



## బహిరంగ సభను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

వారధి న్యూస్ మహబూబ్ నగర్,

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవ సంబరాల్లో భాగంగా శనివారం మహబూబ్నగర్ జిల్లాలోని అమిస్తాపూర్ దగ్గర నిర్వహిస్తున్న రైతు సదస్సు సీఎం బహిరంగ సభకు జడ్చర్ల నియోజకవర్గంలోని నలుమూలల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా శుక్రవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రానున్నారనీ ఈ సందర్భంగా సభలో రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు.



## నిరుపేద యువతి వివాహానికి చేయూత

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మండ చిలకవ్వ రత్నయ్యల కూతురు మానస వివాహం నిశ్చయం అయింది. వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు స్థానిక భగవాన్ శ్రీ సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకెళ్లి వీలైన సహాయం అర్థించడం జరిగింది.తక్షణమే స్పందించిన సత్యసాయి సేవ సంస్థ సభ్యులు సమాచారాన్ని పలువురికి చేరవేశారు. విషయం తెలుసుకున్న కుంకుమళ్ళ నరేందర్ అనిత ల ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. అమ్మాయి వివాహనికి కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు రూ.14 వేల విలువ గల బంగారు మంగళ సూత్రం ,వెండి మెట్టెలు, పెళ్లి చీర, మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం, చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు తదితర వస్తు సామాగ్రితో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, వంగల లక్ష్మీనారాయణ , సామ సునీల్ , పిప్పరి ఆంజనేయులు , రాజశేఖర్ , హన్మాండ్లు , శ్రీకాంత్, మహిళా సభ్యులు శ్రీలత, రజిత , లక్ష్మి ,సుప్రద , నాగరాణి , భాగ్యలక్ష్మి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.




## అవార్డు గ్రహీత కిరణ్మయికి సన్మానం

వారధి న్యూస్ మహబూబ్ నగర్,

మహబూబ్నగర్ పట్టణంలో ఉన్న జ్ఞాన భారతి స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్మయికి రాష్ట్రస్థాయిలో సేవరత్న అవార్డు పొందిన సందర్భంలో జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో జ్ఞాన భారతి స్కూల్లో బి కిరణ్మయి ని ఘనంగా సన్మానం జరిగింది. ఇలాంటి సేవా రత్న అవార్డు రావడం తమకు మరియు జిల్లాకే తలమానికమని పలువురు ట్రస్మా నాయకులు ఆమెను కొనియాడారు. గతంలో ఆమె చేసిన నిస్వార్థ సేవకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కిందని ఈ అవార్డు వల్ల తమ బాధ్యతలు మరింత పెరిగాయని ఈ సందర్భంగా లక్ష్మణ్ అన్నారు లక్ష్మణ్ అన్నారు కరోనా సమయంలో కూడా ఎలాంటి ఆర్థిక ఒత్తిడి చేయకుండా పేద విద్యార్థులకు నిరాటంకంగా విద్యను అందించిన సంస్థ ఒక జ్ఞాన భారతికే దక్కిందని ధీమా వ్యక్తం చేశారు. ఇలాంటి గొప్ప అవార్డు లభించడం చాలా గర్వకారణంగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో పురస్కారాలు అందుకోవాలని అందరూ ఆకాంక్షించారు.కార్యక్రమంలో నాయకులు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు వక్తలు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

వారధి న్యూస్ మహబూబ్ నగర్,

నారాయణ పేట జిల్లా దామరగిద్ద మండల, కానుకుర్తి గ్రామానికి చెందిన మ్యాతరి నర్సింలు ఇటీవల హైదరాబాద్ లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశత్తు కింద పడి మరణించాడు. వారి కుటుంబం పేదరికంలో ఉండడంతో తన వంతుగా పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. భవిష్యత్తులో పిల్లల చదువులకు, పోషణకు సహాయం చేయడానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర హన్మంతు,సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్,మండల నాయకులు మహేష్,అజయ్, వెంకటయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన ఉసిరి ఉద్యాన వనాలు

వారధి న్యూస్, పెబ్బేరు:

కార్తీక మాసం సందర్భంగా చివరి శుక్రవారన్ని పురస్కరించుకొని కార్తీకమాస భక్తులు వనభోజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలోని కార్తీకమాసంలో కార్తీకమాస దీక్షలు చేపట్టిన మహిళలు కుటుంబ సమేతంగా శుక్రవారము రంగాపూర్ ఆంజనేయ స్వామి వనంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు, ఉసిరి చెట్టుకు ద్వారా బంధనం చేసి పూజలు నిర్వహించారు. అనంతరం అందరు మహిళలు కలిసి వనంలోనే వనభోజన కార్యక్రమాన్ని ఆచరించారు. కార్తీక మాస చివరి శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉసిరి చెట్టు పూజలు నిర్వహించి వనభాజలాలు చేశారు. కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయి ఆలయ సేవా సమితి సభ్యులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పాఠ్య పుస్తకాల సెలబస్ లో మార్పులు జరగాలి

- ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలి

స్టేట్ టీచర్స్ యూనియన్

వారధి న్యూస్ ,ధర్మపురి/జగిత్యాల ప్రతినిధి

పదవ తరగతి పరీక్షల్లో గ్రేడింగ్ విధానం రద్దు చేసి వంద మార్కులకు పరీక్ష నిర్వహిస్తున్నందున దానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాల సెలబస్ లో కూడా మార్పులు చేపట్టాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని కోరింది. శుక్రవారం జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలో పలు పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాలను పెంచడానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యపుస్తకాల లో కూడా మార్పులు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు.సీసీఈ బోధన విధానంలో పూర్తిగా కృత్యాధార బోధన వల్ల సమయం వృధా కావడం ,విద్యార్థులు ఇంటర్నెట్ కి అలవాటు పడటం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.గణితం,భౌతికశాస్త్రం,జీవశాస్త్రం , సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాలలో అనవసరపు పాఠాలు ,అంశాలు చాలా ఉన్నాయని, విద్యార్థికి సైతం భారంగా పరిణమించాయని అన్నారు.యూనిట్ల సంఖ్యను తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు.నేటి విద్యార్థి పెడదారి పడుతున్న సంఘటలు ఎన్నో జరుగుతున్నందున నైతిక విద్య ,వ్యాయామ ఆరోగ్య విద్య , జీవన నైపుణ్యాల విద్య వంటి వాటిపై ప్రత్యేక పాఠ్యపుస్తకాలు రూపొందించి ప్రత్యేక ఉపాధ్యాయుల నియమించాలని కోరారు. ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ,ప్రాథమిక పాఠశాలలో సైతం సబ్జెక్టు వారిగా టీచర్లను నియమించాలని,కామన్ స్కూల్ విధానం ద్వారానే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని ప్రభుత్వానికి సూచించారు. ఉపాధ్యాయుల ప్రమేయం లేకుండా మధ్యాహ్న భోజన పథకం నిర్వహించాలన్నారు. పదవ తరగతికి మార్కుల విధానం మాదిరిగానే మిగతా అన్ని తరగతులకు అదే విధానాన్ని వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాలెపు శివరామకృష్ణ, గుండెల నరేష్ ,బండి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## రైతులకు ఉచితంగా అజోలా కవర్ల పంపిణీ

వారధి న్యూస్ మహబూబ్ నగర్,

హన్వాడ మండలం కారం తండా గ్రామంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాడి పరిశ్రమలు గల రైతన్నలకు అజోల్ల కవర్లను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ వంశీ కృష్ణ అదేవిధంగా ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రతినిధి రవికుమార్ హాజరయ్యారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పంచాయతీ సెక్రటరీ వంశీ మాట్లాడుతూ రైతులు ఈ యొక్క అజోల్ల కవర్లను అజోల్ల పెంచుకోవడానికి వినియోగించుకోవాలని అజోలా పెంచుకోవడం ద్వారా ఆవులకు, బర్రెలకు దానలాగా ఉపయోగపడుతుందని అదేవిధంగా ఈ యొక్క అజోల పెంచుకోవడం వల్ల పాలలో ఫ్యాట్ శాతం పెరుగుతుందని దీనికి తోడు ఈ యొక్క అజోల్లను వరిచేలలో వేయడం ద్వారా గాలిలో ఉండే నత్రజని ని పీల్చుకొని కలుపు నివారణ చర్యగా కూడా పనిచేస్తుందని తెలియజేశారు రైతులకు సేంద్రియ వ్యవసాయం పైన అదేవిధంగా వ్యవసాయంలో నూతన ఒరవడిని పరిచయాలు చేస్తున్న ఐసిఐసి ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ ప్రతినిధి రవికుమార్ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.



## మ్యూజిక్ డైరెక్టర్ తమన్ షోతో హోరెత్తిన కొల్లాపూర్ పట్టణం

**- భారీగా హాజరైన సంగీత ప్రియులు**

వారధి న్యూస్, కొల్లాపూర్ :

ఆర్ఎడి గోల్డెన్ జూబ్లీ స్వర్ణోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి కొల్లాపూర్ పట్టణంలో నిర్వహించిన సినిమా మ్యూజిక్ డైరెక్టర్ తమన్ షోతో, ఆయన పాడిన పాటలతో కొల్లాపూర్ పట్టణం దద్దరిల్లింది. పట్టణంలోని రామాపురం రహదారిలో భారీ సినిమా సెట్టింగులతో ఏర్పాటు చేసిన మ్యూజిక్ డైరెక్టర్ తమన్ పాటల కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాది మంది సంగీత అభిమానులు భారీగా తరలి వచ్చారు. రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయాయి. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, వాకిటి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి, వే ఘూరెడ్డి లతో పాటు మైహోమ్ అధినేత రామేశ్వర్రావు, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతలపల్లి జగదీశ్వర్రావు లు హాజరయ్యారు. ఇండియన్ ఐడియల్ టీం కళాకారులు, మ్యూజిక్ డైరెక్టర్ తమన్ పాడిన పాటలు పలువురిని ఉర్రూతలూగించాయి. మ్యూజిక్ డైరెక్టర్ శివమణి వాయించిన మ్యూజిక్ పలువురిని ఎంతో ఆకట్టుకుంది. కొల్లాపూర్ ప్రాంతంలో సినిమా మ్యూజిక్ డైరెక్టర్లతో నిర్వహించిన కార్యక్రమానికి మహిళలు, యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆసక్తిగా కార్యక్రమాన్ని తిలకించారు.







## దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందడానికి సైన్స్ ఫెయిర్ ఎంతో ముఖ్యం

**ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి**
**మెదక్ వెస్లీ కళాశాల ఘనంగా ప్రారంభమైన ఇన్స్పైర్**
**పెద్ద సంఖ్యలో వచ్చిన ఎగ్జిబిట్లు**

వారధి న్యూస్ మెదక్ జిల్లా బ్యూరో

భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందాలంటే విద్యార్థులకు చిన్నప్పటినుండే ఇన్స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శన ల అవసరం ఎంతగానో ఉందని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి వెల్లడించారు. మెదక్ పట్టణం లోని వెస్లీ కళాశాల ఆవరణలో శుక్రవారం మెదక్ జిల్లా స్థాయి ఇన్స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమైంది, రెండు రోజులపాటు జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభ ను బయటకు తీయడానికి ఈ ఇన్స్పైర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా సైన్స్ మానవ మనవడ అభివృద్ధి చెందడానికి ప్రోత్సహించాలె తప్ప ప్రపంచ వినాశనానికి ఉపయోగించవద్దని ఆయన సూచించారు. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి ఎంతగానో చెందుతున్న నేటి కాలంలో విద్యార్థులు టీవీలు సెల్ఫోన్లకు దూరంగా ఉండడం ఎంతగానో మంచిదన్నారు. వాటి ద్వారా కేవలం మంచిని మాత్రమే గ్రహించాలని, చెడుకు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఢిల్లీ నగరంలో కాలుష్యం ఎంతగానో పెరిగిపోయిందని, ఇటీవల హైదరాబాద్ లో సైతం కాలుష్యం పెరుగుతుందని వాటి నివారణకు శాస్త్రవేత్తలు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. శాస్త్ర సాంకేతిక పురోభివృద్ధి పేదలకు అందాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ మాట్లాడుతూ సైన్స్ అనేది అపారమైనదని పేర్కొన్నారు. న్యూటన్ అనే శాస్త్రవేత్త విజ్ఞాన శాస్త్రం అనేది మహా సముద్రం అని పేర్కొన్నారని దాన్ని జీవిత కాలంలో చేరుకోలేకపోయానని అన్నాడని డీఈఓ వెల్లడించారు. ప్రతి ఏటా నిర్వహించే ఇన్స్పైర్, సైన్స్ ఎగ్జిబిషన్ కరోనా మూలంగా గత మూడు సంవత్సరాలుగా ఆన్లైన్లో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ ఏటా భౌతికంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించడానికి వివిధ సంఘాలతో పాటు చాలామంది ఉపాధ్యాయులు మూడు రోజులుగా విధులు నిర్వహిస్తున్నారని ,ఈ సందర్భంగా వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు, అయితే సైన్స్ ఫెయిర్ నిర్మాణంలో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని వాటిని భూతద్దంలో చూడొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో జిజ్ఞాస పెంపొందించడానికి ఇన్స్పైర్, సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల నైపుణ్యం బయటకు తీసే సత్తా కేవలం ఉపాధ్యాయులకే ఉంటుందని ఆమె అన్నారు. ముఖ్యంగా బాలబాలికలు చిన్న గా ఉన్నప్పుడు తల్లిదండ్రులు ఏదైనా వస్తువు ఇస్తే అందులో ఏముంది ఏమిటి ఎలా అని తెలుసుకోవాలని తహతలాడతారని పేర్కొన్నారు. ఏదైనా వస్తువు ఇచ్చినప్పుడు దాన్ని విరగగొడుతుంటారని అంటే అందులో ఏముందని తెలుసుకోవడమే వారి ఉద్దేశం అన్నారు. అలాంటి వారిలో ఎక్కువమంది శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని ఆమె తెలిపారు.



**392 ఎగ్జిబిట్లు**

మెదక్ వెస్లీ కళాశాలలో నిర్వహిస్తున్న సైన్స్ ఫేర్ కు 392 ఎగ్జిబిట్లు వచ్చాయి. రవాణా మరియు కమ్యూనికేషన్ కు సంబంధించి 70, విపత్తు నిర్వహణకు 43, వనరుల నిర్వహణ 58, సహజ వ్యవసాయం 42, వ్యర్థాల నిర్వహణ 45, ఆహార ఆరోగ్య పరిశుభ్రత 53 గణిత నమూనాల గణనా ఆలోచన 48 చొప్పున వచ్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మెదక్ మండల విద్యాధికారి నీలకంఠం ,టిఎస్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.






## రైతు సదస్సు కు విశేషమైన ఆదరణ

వారధి న్యూస్ మహబూబ్ నగర్,

మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న మూడు రోజుల రైతు పండుగ, రైతు సదస్సు కు విశేషమైన ఆదరణ లభిస్తుంది. సదస్సు రెండవ రోజు ఉమ్మడి జిల్లా రైతులతోపాటు చుట్టు పక్కల జిల్లాల నుండి రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో పాటు రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసుధన్ రెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశి క్రిష్ణ, నారాయణ పేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘాల అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కమిషనర్ గోపి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్, రాష్ట్ర పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్. హరీష్ , వ్యవసాయ అనుబంధ శాఖల ఉన్నతాధికారులు, ఆదర్శ రైతులు, ఉమ్మడి జిల్లా, చుట్టూ పక్కల జిల్లా రైతులు భారీ సంఖ్యలో హాజరై వ్యవసాయ స్టాళ్లు పరిశీలించడంతో పాటు రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు.









విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

# Movie Time మూవీ టైమ్



## 'విడాముయర్చి'.. అంచనాలు పెంచుతోన్న టీజర్

అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదలవుతుంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా రీసెంట్‌గానే షూటింగ్‌ను పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను కంప్లీజ్ చేసుకుంటోంది. తాజాగా 'విడాముయర్చి' టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే సినిమాలో హీరో అజిత్ కుమార్ డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ప్రపంచమంతా నిన్ను నమ్మకపోయినా పరావాలేదు.. నిన్ను నువ్వు నమ్ముకో.. అనే కాన్సెప్ట్‌తో సినిమా యాక్షన్ బేస్డ్ మూవీగా తెరకెక్కింది. అజిత్ దేని కోసమో అన్వేషిస్తున్నారు.. చివరకు తనకు కావాల్సిన దాని కోసం విలన్స్ భరతం పడుతున్నారు. తాను సాధించాల్సిన లక్ష్యం కోసం ఏం చేయటానికైనా, ఎంత దూరం వెళ్లటానికైనా, ఎవరినైనా ఎదిరించేలా ఇప్పటి వరకు కనిపించని ఓ వైవిధ్యమైన పాత్రలో ఆయన మెప్పించబోతున్నారు అజిత్. టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో స్టార్స్‌తో భారీ బడ్జెట్ చిత్రాలు, డిఫరెంట్ కంటెంట్ బేస్డ్ సినిమాలను నిర్మిస్తోన్న టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్. ఈ సంస్థ అధినేత సుభాస్కరన్..'విడాముయర్చి' సినిమాను నిర్మిస్తుండటంతో అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఆద్యంతం ఆకట్టుకునే ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలతో పాటు విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా పేరున్న మగిళ్ తిరుమేని అజిత్‌తో ఈ భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అజిత్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ 'మంగాత' (తెలుగులో గ్యాంబ్లర్)లో అజిత్ కుమార్, త్రిష, యాక్షన్ కింగ్ అర్జున్ త్రయం తమదైన నటనతో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు మరోసారి వీరు ముగ్గురు ఆడియెన్స్‌ను మెప్పించనున్నారు. అలాగే విడాముయర్చిలో ఆరవ్, రెజీనా కసాండ్ర, నిఖిల్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. వారి పాత్రలను కూడా టీజర్‌లో రివీల్ చేశారు. అలాగే సినిమాను సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.



## నందమూరి మోక్షజ్ఞ చరిష్మాటిక్ న్యూ స్టిల్ రిలీజ్

విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు మనవడు, అగ్రహీరో-పొలిటీషియన్ నందమూరి బాలకృష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ, రీసెంట్ బ్లాక్‌బస్టర్ హనుమాన్ డైరెక్టర్ క్రియేటివ్ జెమ్ ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించే క్రేజీ ప్రాజెక్ట్‌తో గ్రాండ్‌గా అరంగేట్రం చేయబోతున్నారు. మోక్షజ్ఞ తొలి చిత్రం ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (PVCU)లో భాగం అవుతుంది. మెమరబుల్ పెర్ఫార్మెన్స్ తో అలరించడానికి మోక్షజ్ఞ నటన, ఫైట్లు, డ్యాన్స్‌లలో ఇంటెన్స్ ట్రైనింగ్ పొందారు. మోడరన్, స్టైలిష్ లుక్‌లో అద్దంలోకి చూస్తున్న మోక్షజ్ఞ కొత్త స్టిల్ విడుదలైంది. ఈ స్టిల్ అతని నేచురల్ చరిస్మా, కాన్ఫిడెన్స్ ని ప్రజెంట్ చేస్తోంది. పర్ఫెక్ట్ స్టైల్ చేసిన హెయిర్, గడ్డంతో, చెక్ షర్ట్ ధరించి అద్భుతంగా కనిపించారు. అతని స్లీక్ ఎప్పీరియన్స్ తెలుగు చిత్ర పరిశ్రమలో కాబోయే ప్రామిసింగ్ స్టార్‌ని సూచిస్తుంది. ఎమ్ తేజస్విని నందమూరి ప్రెజెంటర్ గా, లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్ ప్రాజెక్ట్‌ను నిర్మించనున్నారు. మోక్షజ్ఞ పుట్టినరోజున అనౌన్స్ చేసిన ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. పౌరాణిక ఇతిహాసం నుంచి ప్రేరణ పొందిన ఈ చిత్రం ప్రీ-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది.



## గెట్ రెడీ.. డబుల్ ట్రీట్ ఇవ్వబోతున్న త్రిష

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం త్రిష. ఈ భామ ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తోంది. త్రిష ఖాతాలో అజిత్ కుమార్ నటిస్తోన్న విదాముయార్చి, చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర సినిమాలున్నాయి. దీంతోపాటు మాలీవుడ్ యాక్టర్ టొవినో థామస్ నటిస్తోన్న ప్రాజెక్ట్ కూడా ఉంది.కాగా 2025 జనవరిలో త్రిష అభిమానులు, ఫాలోవర్లకు డబుల్ ట్రీట్ ఇవ్వబోతుందన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. విదాముయార్చి 2025 పొంగళ్ కానుకగా రాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు టొవినో థామస్ సినిమా కూడా జనవరిలోనే రాబోతుంది. టొవినో థామస్‌తో చేస్తున్న ఐడెంటిటీ మలయాళంలో త్రిష రెండో ప్రాజెక్ట్.ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై క్లారిటీ రావాల్సి ఉండగా.. తాజా వార్తల ప్రకారం ఒకేసారి త్రిష డబుల్ ట్రీట్ ఇవ్వబోతుండటం ఖాయమైనట్టే. ఈ లెక్కన త్రిష అభిమానులకు మాత్రం పండగే అని చెప్పాలి. మరోవైపు మోహన్ లాల్‌తో రామ్, అజిత్ కుమార్-అధిక్ రవిచంద్రన్ గుడ్ బ్యాడ్ అగ్లీ ప్రాజెక్ట్, మణిరత్నం-కమల్ హాసన్ థగ్ లైఫ్ సినిమాలు కూడా త్రిష లైన్‌లో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన విదాముయార్చి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.